
తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
తెలంగాణ రౌండప్
బుధవారం 30 జూలై, 2025 | పేజీలు 8





## ఆకట్టుకున్న ఫలహార బండి ఊరేగింపు

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**కీసర,జులై 29,(అక్షర గళం) :** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.శ్రావణ మాసం సందర్భంగా సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని ఆర్‌జికె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజ్ ఇంటి వద్ద నుంచి పోతరాజుల విన్యాసాలు,యువకుల నృత్యాలతో ఉత్సాహంగా ఊరేగింపు సాగింది.ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు,మాజీ కౌన్సిలర్,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,అధ్యక్షులు పోతురాజు రాములు,ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజ్, కోశాధికారి గొల్లూరి రాజు,కుత్తాడి గోపీనాథ్,మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షులు సురకంటి శ్రీకాంత్ రెడ్డి,పోలు సాయి గౌడ్, దమ్మాయిగూడ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కందాడి శ్రావణ్ రెడ్డి,ఉపాధ్యక్షులు మణి గౌడ్,ప్రజా ప్రతినిధులు,బైండ్ల పూజారి మనోహర్,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు

*వెల్దండ జూలై 29 (అక్షర గళం)*



*వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ లో ఎంపీసీ బైపిసి గ్రూపులో మిగిలి ఉన్న సీట్ల కోసం ఈ నెల 31న వెల్దండ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడును అని ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం తెలిపారు 31 తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు గురుకుల పాఠశాలలో విద్యార్థులు పేర్లను నమోదు చేసుకోవాలని స్పాట్ అడ్మిషన్ కోసం విద్యార్థులకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో రాగలరని ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం తెలిపారు.*

## ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్స్

### ఏర్పాటుతో పర్యావరణం పై అవగాహన పెరుగుతుంది, డిఇఓ రమేష్ కుమార్

**కల్వకుర్తి జులై 29 (అక్షరగళం):** నాగర్ కర్నూల్ మండల పరిధి ఎండబెట్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత, ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు.అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గదిని పరిశీలించారు. రోజువారి మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల

-మిగతా 2లో



అక్షరగళం



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**యాచారం, అక్షరగళం :-** మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో తత్వ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాల్ లో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మంది రోగులకు అన్ని పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దినేష్, సుమలత, నగేష్, రానా, నిరాంక్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.



## తలకొండపల్లి మండలంలో అందుబాటులో యూరియా

**కల్వకుర్తి జులై 29(అక్షర గళం):** తలకొండపల్లి మండలంలోని రైతులకు యూరియా ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.మండలానికి ప్రతిరోజూ 75 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కొనసాగుతోంది. ఈ సరఫరా ద్వారా మండలంలోని అవసరాలను సమర్థవంతంగా తీర్చగలుగుతున్నామని అధికారులు మంగళవారం మీడియాకు తెలిపారు. వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న ఈ సమయంలో యూరియా బస్తాల లభ్యత పట్ల రైతులలో సంతృప్తి వ్యక్తమవుతోంది.ప్రస్తుతం తలకొండపల్లి మండలంలో %ూాజూ% తలకొండపల్లి, %ూాజూ% పడకల్ మరియు అగ్రోస్ కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ కొనసాగుతోంది. ఈ కేంద్రాల వద్ద కూపన్ల విధానం ద్వారా రైతులకు మూడు బస్తాల చొప్పున యూరియా ఇవ్వడం జరుగుతోంది. వ్యవసాయ విస్తరణాధికారులు మరియు మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో యూరియా పంపిణీ పారదర్శకంగా జరుగుతోంది. అవసరమైనంత స్టాక్ ముందుగానే సిద్ధం చేయడంతో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గాయి.తలకొండపల్లి మండలంలోని రైతులు ఎటువంటి భయభ్రాంతులకు లోనవకుండా, క్రమంగా తమ కూపన్ల ఆధారంగా యూరియా తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. యూరియా సరఫరాలో ఎలాంటి లోటు లేదని స్పష్టంగా తెలిపారు. రైతులు పంటల వృద్ధికి అవసరమైన యూరియాను సమయానికి పొందేలా చర్యలు తీసుకోవడం వల్ల మండల వ్యాప్తంగా విత్తనాల నాట్లు, మొలకల దశలో ఉన్న పంటలకు అవసరమైన పౌష్టికత అందుతుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.


# ప్రతి విద్యార్థి జాతీయ భావనను అలవర్చుకోవాలి

### నగర కార్యదర్శి శివ,కన్వీనర్ మణికంఠ ఏబీవీపీ ఆధ్వర్యంలో మెగా మెంబర్షిప్ డ్రైవ్



**ఆమనగల్లు, జూలై 29 (అక్షర గళం):** దేశంలోని ప్రతి విద్యార్థి జాతీయ భావాలు అలవర్చుకొని జాతి పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ,ఏబీవీపీ నేషనల్ కళామంచ్ కో కన్వీనర్ మణికంఠ అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆమనగల్లు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని వివిధ కళాశాలల్లో మెగా మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఒక ఉద్దేశం ఏమిటంటే జాతి పునర్నిర్మాణం,దేశ పూర్వవైభవాన్ని తిరిగి తీసుకురావడం..దేశంలో ఉన్న ధనవంతుడు పిల్లలు ఎలాంటి విద్యనభ్యసి స్తున్నారో.. చిట్టచివరి విద్యార్థి వరకు అదే విద్యను అందించాలన్నదే ఏబీవీపీ లక్ష్యమన్నారు.యువత జాతీయవాదం వైపు నడవడం,దేశాన్ని విశ్వ గురువుగా చేర్చడంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి విద్యార్థులను బంగారు భవిష్యత్తుగా మార్చే విధంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రతీ విద్యార్థి జాతీయ భావజాలం వైపు రావలసిన పరిస్థితి ఎంతైనా ఉందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు లండం మల్లేష్,క్రోత్ర సురేష్,చెన్నం శెట్టి మల్లేష్, ఎడవల్లి అంజి,శివచారి,సుమన్ నాయక్,సాయి కూమార్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలి: సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి ఎస్ ఐ కురుమూర్తి

**వెల్దండ జూలై 29 (అక్షర గళం)** ఇంటర్ మొదటి,రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు చదువుపై మాత్రమే దృష్టి సారించాలని సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి,ఎస్సై కురుమూర్తి తెలిపారు. మంగళవారం క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ మీడియా,తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా వెల్దండ సీఐ,ఎస్సై పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని,మంచి ఉద్యోగం సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే సంకల్పంతో చదవాలని సూచించారు. ఇంటర్ చదువు చాలా ముఖ్యమైనది అని చెప్పారు. బాగా చదువుకుంటే,మీ తల్లిదండ్రులకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం వల్ల కళాశాలకు,గ్రామాలకు,మండలాలకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని,ఎదగాలనే ఆకాంక్ష ఉండాలని,బీద కుటుంబంలో పుట్టామని ఎప్పుడు అనుకోకుండా,చదువుపైన మాత్రమే దృష్టి సారించాలని చెప్పారు. ఫోన్లకు,టీవీ లకు దూరంగా ఉండాలని అన్నారు. ఎటువంటి చెడు ఆలోచనలు,ఆలోచనలు రాకుండా ఉండేందుకు తల్లిదండ్రుల నుంచి సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు.ఉమ్మడి పాలమూరు క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ మీడియా స్టాపర్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి, మంచి ఫలితాలు సాధిస్తే,సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, అధ్యాపకులు ప్రవీణ,విజయ లక్ష్మి,శివ ప్రసాద్, రమేష్, సుమలత,అంజమ్మ, కిరణ్,చిదానందం,పర్వతాలు,ఖాజా బేగం,నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్స్

-మొదటి పేజీ తరువాయి



హాజరును పరిశీలించి, అధికారులు నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల గణిత, ఇంగ్లీష్ సామర్థ్యాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ ను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించి, పండిస్తున్న ఆకుకూరలు, వివిధ రకాల కూరగాయల మొక్కలను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయుని అభినందించారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థి దశ నుంచే పర్యావరణ అవగాహన, మొక్కల పెరుగుదల, నేల ఆరోగ్యం మరియు పర్యావరణ వ్యవస్థల గురించి నేర్చుకోవడంతో పాటు ప్రకృతి పట్ల గౌరవం మరియు బాధ్యతను పెంపొందించడానికి సహాయపడుతుందని,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు విద్యార్థులు తాజా కూరగాయలతో ఆరోగ్యకరమైన ఆహారం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకుంటారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, అందరూ మండల విద్యాధికారులకు డిఇఓ రమేష్ కుమార్ ఈ సందర్భంగా సూచించారు.ఆయన వెంట కార్యాలయ పర్యవేక్షకురాలు సుజాత, ఇన్చార్జి ఏయంఓ కిరణ్ కుమార్ ఆయన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఉన్నారు.

# పిహెచ్సి సెంటర్లకి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తాం

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ ప్రతినిధి, జూలై 29, (అక్షర గళం) :** పిహెచ్సి సెంటర్లకి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మే డ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మంగళవారం కీసర మండలంలోని పిహెచ్సి సెంటర్ ను డిఎం అండ్ హెచ్ ఓ ఉమా గౌరీ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్ని ఓపి కేసులు ఉంటాయని, ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ రోజుకు ఎంతమందికి వేస్తారని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారా అని ఈ ఆసుపత్రి కింద ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని పలు విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ ను, మెడిసన్ రూమ్ ను,ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వర్షం నీరు కురిసి గోడలు నిమ్మ రావడం పరిశీలించిన కలెక్టరు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన మరమ్మత్తులు సంబంధించిన ప్రతిపాదన లు తనకు పంపాలని మెడికల్ ఆఫీసర్ కు కలెక్టర్ సూచించారు. 24 గంటలు వైద్య సేవలు అందించే పిహెచ్సి సెంటర్లకి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అనంతరం జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణాలను స్థలాన్ని ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు ఈ పర్యటనలో కీసర ఎమ్మార్వో అశోక్, మెడికల్ ఆఫీసర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గిరిజన సంస్కృతికి సీత్లా ప్రతీక

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**అమనగల్లు, జూలై 29 (అక్షర గళం):** గిరిజన సంస్కృతికి, సంప్రదాయ ాలకు తీజ్ పండుగ ప్రతీక అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆమనగల్లు మండల పరిధిలోని మేడిగడ్డ,విటాయిపల్లి తండాల్లో సీత్లా భవాని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..గిరిజన యువతులు,మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ,ఆనందంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నడం ఆనందంగా ఉందన్నారు. అనాదిగా వస్తున్న ఆచారాలను,సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని పేర్కొన్నారు. అనంతరం తండా వాసులు ఎమ్మెల్యే నారాయణరెడ్డి,పీబీసీ బోర్డు నెంబర్ బాలాజీ సింగ్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్,మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు,మాజీ ఎంపీపీ అనిత విజయ్,ఎస్ఐ వెంకటేష్,జిల్లా నాయకులు రవీందర్ నాయక్,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సురేష్ నాయక్,విజయ రాథోడ్,హరిలాల్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్,లోక్య నాయక్,మాల్యా నాయక్,రాగ్య నాయక్, హర్య నాయక్,పాండు నాయక్,గోపాల్ నాయక్,కృష్ణ నాయక్,లక్ష్మణ్ నాయక్,సాగర్,మల్లేష్,శ్రీను,టిల్లు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.





# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## దోకూరి ప్రభాకర్ రెడ్డి

**కల్వకుర్తి జులై 29(అక్షర గళం):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్రాయిపల్లి గ్రామంలో సోమవారం బరిగెల వెంకటమ్మ మృతి చెందింది ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి స్థానిక నాయకుల ద్వారా 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు అదే విధంగా కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి మృత్రాని కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు పరామర్శించిన వారిలో ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు, శ్రీశైలం కసిరెడ్డి ప్రకాశ్ రెడ్డి సాయికిరణ్ శ్రీశైలం మహేష్ బాలకృష్ణ జంగయ్య తదితరులు ఉన్నారు.



# పేదవాడి కల సాకారం చేస్తున్న ప్రభుత్వం

## మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం

**ఆమనగల్లు, జూలై 29 (అక్షర గళం):** పేదవాడి కలను సాకారం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడతగా బిల్లు మంజూరు కావడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్,రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి ఆరు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని శ్రీశైలం కోరారు.

# పారిశుద్ధ్యంపై రివ్యూ సమావేశాన్ని నిర్వహించిన పుర కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి జులై 29(అక్షర గళం):** కల్వకుర్తి పురపాలక సంఘంలో పుర సిబ్బందితో పుర కమిషనర్ రివ్యూ సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు పట్టణ పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణపై తగ సూచనలు చేశారు. పుర పరిధిని పరిశుభ్రంగా ఉంచాలని మురికి కాల్వలను డిసిటేలేషన్ చేయించాలని మెయిన్ రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వర్షపు నీరు నిలువ ఉంటే అక్కడ దోమలు లార్వా పెరగకుండా ఆయిల్ వాల్స్ వేయాలని పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుద్ధ సిబ్బందికి సూచించారు పట్టణంలో ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవాలని మంచినీటి సరఫరా పైపులైన్ ల మరమ్మత్తులను వెంటనే చేయించాలని పట్టణ పరిధిలోని వీధి దీపాల నిర్వహణపై చర్చించి ఎక్కడైనా వీధి దీపాలు వెలగకపోతే వెంటనే మరమ్మత్తులు చేయించాలని అసిస్టెంట్ ఇంజనీర్ కు సూచించారు పట్టణ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారుల వివరాలను జియో టాకింగ్ చేయాలని వార్డు ఆఫీసర్లకు మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ షేక్ ఆదేశించారు.

# ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా



**కల్వకుర్తి జులై 29(అక్షర గళం):** నాగర్ కర్నూల్,కల్వకుర్తి ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ అవతరించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆగస్టు ఒకటి రెండవ తేదీలలో సిపిఐ జిల్లా తృతీయ మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు మొదటగా సిపిఐ ఆధ్వర్యంలోనే ఉమ్మడి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం తో పాటు పాదయాత్ర చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన గుర్తు చేశారు. కే ఎల్ ఐ ప్రాజెక్టులో కల్వకుర్తి పేరు ఉంది కానీ సాగునీరు పూర్తిస్థాయిలో రావడం లేదన్నారు. మొదట ప్రాజెక్టు ప్రారంభంలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రాజెక్టు పూర్తి దశకు వస్తున్న తరుణంలో 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రాజెక్టు అంచనాలో లేని మండలాలను కలుపుతూ కల్వకుర్తికి అన్యాయం జరుగుతుందని ఆయన విమర్శించారు. ప్రస్తుతమున్న కాలువలు మోటార్ల సహాయంతో రెండున్నర లక్షలకు మాత్రమే సాగునీరు అందించే అవకాశం ఉన్న నాలుగు లక్షల ఎకరాలకు సాగును అందిస్తామని రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే కాలువల విస్తీర్ణం పెంచి, కాల్వ కు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఉపకాల్వలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 100 ఏళ్ల చరిత్రలో ఇందిరా గాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో ప్రభుత్వం ఏర్పాటుకు మెజార్టీ లేక సిపిఐ మద్దతు కోరడంతో బ్యాంకులను జాతీయ చేయడం, భూముల స్థాయిని గరిష్టంగా ఉంచడం, పేదలకు నివాసాలు అందించడం వంటి చరిత్రతో మద్దతు పలికి వాటిని పేదలకు అందించడం జరిగిందన్నారు. సిపిఐ అధికారం కోసం కాకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ఎన్నో కేసులను ఎదుర్కొందని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా సిపిఐ పనిచేస్తుందన్నారు.అభివృద్ధి చెందుతున్న దేశం భారతదేశమని, మతాల ఆధారంగా పాలన కొనసాగిస్తే దేశం అభివృద్ధి చెందదన్నారు. కేంద్ర ప్రభుత్వం సమాజంలో అధికారం కోసం విభజన, మతపరమైన విద్వేషాలు చేయరాదని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో విఫలమైందని రైతు భరోసానం వెంటనే అందించాలని, రెండు లక్షల రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి ప్రాంతంలో పరిశ్రమలు లేకపోవడం వల్ల పారిశ్రామిక ఏర్పాటు కు అనుకూలమైన ప్రాంతమని ఇక్కడి వనరులను ఉపయోగించుకొని ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సిహెచ్ శ్రీనివాసులు, సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ కార్యదర్శి పరశురాములు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ, కల్వకుర్తి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ధారదాసు, కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు శంకరయ్య తదితరులు ఉన్నారు.సిపిఐ జిల్లా తృతీయ మహాసభలను విజయవంతం చేయండి కల్వకుర్తి పట్టణంలో ఆగస్టు ఒకటవ, రెండవ తేదీలలో నిర్వహించే సిపిఐ జిల్లా తృతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ కోరారు.ఆగస్టు ఒకటవ తేదీన కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని గచ్చుబావి నుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మార్కెట్ యార్డులో బహిరంగ సభను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న లు హాజరవుతారని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా తృతీయ మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

**కల్వకుర్తి జులై 29(అక్షర గళం):** కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామానికి చెందిన భోగరాజు సాయికుమార్ ఆర్ఎస్ఎస్ విభాగ్ శారీరక ప్రముక్ భోగరాజు రాము అన్న కుమారుని దశదిన కర్మలో మంగళవారం జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించా రు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు పరామర్శించిన వారిలో బిజెపి నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ ఇటిక్యాల రమణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

*కల్వకుర్తి జులై 29( అక్షర గళం) ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ ఇటిక్యాల రమణారెడ్డి నాయనమ్మ ఇటిక్యాల మాణిక్యమ్మ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులో రమణారెడ్డి నివాసములో ఆమె పార్తివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు ఇటిక్యాల రమణారెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో అయిల శ్రీనివాస్ గౌడ్, గుర్రం కేశవులు, ఆనంద్, యాదిలాల్ మధు తదితరులు ఉన్నారు.*